www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -105 గురువారం 30 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

### పర్యావరణ అనుముతులు చెల్లుబాటు

### -సుప్రీంకోర్టులో ఉపశమనం



**న్యూఢిల్లీ,జూలై 29:(ప్రజావినికిడి):** తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు

మిగతా 2లో.

## ఉత్తరాంధ్రలో ఏనుగుల దాడులకు చెక్..

### కుంకీ శిబిరాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్

**పార్వతీపురం మన్యం జిల్లా గుచ్చిమిలో కుంకీ ఏనుగుల శిబిరం ప్రారంభం**



**అమరావతిజూలై 29: (ప్రజావినికిడి):** ఉత్తరాంధ్రలో ఏళ్ల తరబడి రైతులను, ప్రజలను భయపెడుతున్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పార్వతీపురం మన్యం జిల్లాలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ-అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ప్రారంభించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో.



## ఆర్ఎస్ఎస్ నియంత్రణలో విద్యావ్యవస్థ

**లోక్‌సభలో రాహుల్ ఫైర్: అమిత్ షా, ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు**

**లోక్‌సభలో అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌ను టార్గెట్ చేసిన రాహుల్ గాంధీ**

**విద్యార్థులపై పోలీసుల చర్యకు హోంమంత్రి ఆదేశాలిచ్చారని వ్యాఖ్య**

**ఆధారాలు లేకుండా మాట్లాడొద్దని, క్షమాపణ చెప్పాలని కేంద్రం డిమాండ్**

**న్యూఢిల్లీ,జూలై 29:(ప్రజావినికిడి):** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పక్షం తీవ్రంగా స్పందించింది. ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధక బిల్లుపై బుధవారం జరిగిన చర్చ సందర్భంగా సభలో ఈ వాగ్వాదం చోటుచేసుకుంది.

మిగతా 2లో.

# వానరాకతో రైతులకు ఊరట

## పలుచోట్ల ఉప్పొంగుతున్న వాగులు

**ప్రాజెక్టుల్లోకి భారీగా వరద..**

**దిగువకు విడుదల**

**సింగూర్‌కు స్వల్ప వరద ప్రవాహం**

**పొంగిపొర్లుతున్న ఘనపూర్ రిజర్వాయర్**

**పెద్దపల్లి జిల్లాలో అధిక వర్షపాతం**

**సింగరేణి బావుల్లో ఉత్పత్తికి ఆటంకం**



**హైదరాబాద్,జూలై 29: (ప్రజావినికిడి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్రంలో మూడ్రోజులుగా కురుస్తున్న భారీ నుంచి మోస్తరు వర్షాలు ఊరటనిస్తున్నాయి. కొన్నిచోట్ల భారీ వర్షం పడటంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పంటలకు ప్రాణం పోసినట్టు కావడంతో రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఎగువ రాష్ట్రాల నుంచి కూడా వరద వస్తుండటంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతోంది. ఆ మేరకు అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. పెద్దపల్లి జిల్లాలో సాధారణం కంటే ఏకంగా అధిక వర్షపాతం నమోదు కావడంతో జిల్లా యంత్రాంగం రెడ్ అలెర్ట్ ప్రకటించింది. సింగరేణి ఏరియాలోని బొగ్గు బావుల్లో ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. మరికొన్ని చోట్ల రహదారులు తెగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో లోతట్టు, ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మెదక్ జిల్లాలోని ఘనపురం రిజర్వాయర్ పొంగిపొర్లుతున్నది. సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుత నీటి మట్టం 4.215 టీఎంసీలు కాగా ప్రాజెక్టులోకి 592 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. దిగువకు 1877 క్యూసెక్కుల

మిగతా 2లో.

### పరీక్షల సవరణ బిల్లుకు

## లోక్‌సభలో ఆమోదం

**పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు 2026కు లోక్‌సభ ఆమోదం**

**పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా**

**ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన**

**నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం**

**పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి**



**న్యూఢిల్లీ,జూలై 29: (ప్రజావినికిడి):** దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు-2026'కు లోక్‌సభ బుధవారం ఆమోదముద్ర వేసింది. రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష,

మిగతా 2లో.

## అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ-సేవ

### డిజిటల్ సేవల విస్తృతి, ప్రమాణ్యాలు పెంచాలి

### అధికారులతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**హైదరాబాద్,జూలై 29:(ప్రజావినికిడి):** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ-సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో.

## తెలంగాణ పోలీస్ శాఖలో భారీగా నియామకాలు

### మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల




**హైదరాబాద్,జూలై 29(ప్రజావినికిడి):** తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ్ర÷ర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్)

మిగతా 2లో.

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

### కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం



**న్యూఢిల్లీ,జూలై 29:(ప్రజావినికిడి):** ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని

మిగతా 2లో.

### దేవాదాయ శాఖలో మరోసారి

## పదోన్నతుల పండుగ



### 48 మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి

**ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం**

**ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం -దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్,జూలై 29: (ప్రజావినికిడి):** దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌ఆడిటోరియం

మిగతా 2లో.

## పరీక్షల సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది.ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

నీట్ అక్రమాలు, ఇతర పరీక్షల్లో అవకతవకాలపైన జులై 20న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో 'సంసద్ చలో' పేరిట వందలాది మంది విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. ఈ ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25న తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజకీయ ఒత్తిడి, దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తీసుకురావడం గమనార్హం.

## పని మాది.. ప్రచారం బాబుది

సోషల్ మీడియా వేదికగా జగన్ స్పందిస్తూ... "2019 ఎన్నికలకు సరిగ్గా నెల రోజుల ముందు ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం ఒక శంకుస్థాపన రాయి వేసి ముచ్చట తీర్చుకోవడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదు. కానీ 2020లో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం నుంచి భూసేకరణ, భద్రతా అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన వరకు ప్రతీదీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రూపుదిద్దుకున్నాయి" అని స్పష్టం చేశారు.ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేసి నిర్వాసితులకు పునరావాసం కల్పించడంతో పాటు నీరు, విద్యుత్, రోడ్ల కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం ఏకంగా రూ.1200 కోట్లు ఖర్చు చేసిందని జగన్ అన్నారు. కోవిడ్ సంక్షోభం ఎదురైనా రన్‌వే, టెర్మినల్ పనులను వేగవంతం చేసి 2026 నాటికే విమానాల రాకపోకలు మొదలవుతాయని అప్పుడే ప్రకటించామని చెప్పారు. తాము పడ్డ కష్టానికి ఇప్పుడు ఫలాలు అందుతుంటే... ఏమీ చేయని చంద్రబాబు దొంగ క్రెడిట్ కొట్టేసేందుకు శాయశక్తులా తాపత్రయపడుతున్నారని ధ్వజమెత్తారు.

### తెలంగాణ పోలీస్ శాఖలో భారీగా నియామకాలు

**మొదటిపేజీ తరువాయి**

1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ రైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది. దరఖాస్తు చేసుకునే ముందే నోటిఫికేషన్‌లో పేర్కొన్న దేహదారుఢ్య, వైద్య ప్రమాణాలకు తాము తగినట్లుగా ఉన్నామో లేదో తెలుసుకోవడానికి సివిల్ సర్జన్‌తో పరీక్షించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఆన్‌లైన్ అప్లికేషన్ దాఖలు చేయడానికి తెలంగాణ ఎస్సీ కేటగిరీ అభ్యర్థులు తమ ఉపకుల వర్గీకరణ స్పష్టంగా ఉండేలా కుల ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్ తెలిపారు.  దరఖాస్తుల పక్రియకు సంబంధించి తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

**మొదటిపేజీ తరువాయి**

మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేందప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

**మొదటిపేజీ తరువాయి**

అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై  రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ఐూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీ-సేవ

**మొదటిపేజీ తరువాయి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ-సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు.  సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు  ఆగస్టు 15 నాటికి మీ-సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ-సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత పరిష్కారాలను మీ-సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ-గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమయానుకూలమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, మీ-సేవను దేశంలోనే ఆదర్శవంతమైన పౌర సేవల వేదికగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ  అనుదీప్ దూరిశెట్టి, మీ-సేవ డైరెక్టర్  రవికిరణ్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ నియంత్రణలో విద్యావ్యవస్థ

**మొదటిపేజీ తరువాయి**

భారత విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ గుప్పిట్లోకి వెళ్లిపోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి కేవలం నామమాత్రంగానే ఉన్నారని, తెరవెనుక అసలు వ్యవస్థను నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్సేనని ఆయన విమర్శించారు. "ధర్మేంద్ర ప్రధాన్ కేవలం ఒక ప్రతీక మాత్రమే. మన విద్యార్థులకు అసలైన శత్రువు ఆర్ఎస్ఎస్" అని ఆయన వ్యాఖ్యానించారు. విద్యార్థులు జ్ఞానం, సత్యాల దిశగా పయనించకుండా ఆర్ఎస్ఎస్ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా లక్ష్యంగా కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జూలై 20న విద్యార్థులు చేపట్టిన నిరసనపై జరిగిన పోలీసుల చర్యకు అమిత్ షానే బాధ్యుడని ఆయన ఆరోపించారు. "మన విద్యార్థులపై పెల్లెట్లు ప్రయోగించేందుకు హోంమంత్రే అనుమతి ఇచ్చారు. వారి శరీరాల్లోకి పెల్లెట్లు దిగేలా చేశారు" అని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పార్లమెంటును ఎదుర్కొనే ధైర్యం హోంమంత్రికి లేదని ఆయన ఎద్దేవా చేశారు.రాహుల్ గాంధీ చేసిన ఈ ఆరోపణలపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, రాహుల్ గాంధీ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం రాహుల్ సంయమనం పాటించాలని సూచించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై ఆరోపణలు చేసేటప్పుడు కచ్చితమైన ఆధారాలు చూపాలని స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. ఈ క్రమంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

# రైతులకు ఊరట

**మొదటిపేజీ తరువాయి**

నీటిని విడుదల చేస్తున్నారు.

ఉమ్మడి కరీంనగర్..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు ప్రధాన జలాశయాలకు సరికొత్త ప్రాణవాయువును అందించాయి. జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. తాగు, సాగు నీటి అవసరాల నిమిత్తం కాళేశ్వరం లింక్-2 ద్వారా ఎల్లంపల్లి నుంచి గాయత్రి పంప్‌హౌస్ మీదుగా రాజరాజేశ్వర జలాశయానికి (మిడ్ మానేరు) గోదావరి జలాల ఎత్తిపోతలను అధికారులు వేగవంతం చేశారు.

జలాశయాల్లోకి ప్రవాహం.. నీటి ఎత్తిపోతలు

ఎగువ ప్రాంతాల నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరిగింది. ఎల్లంపల్లికి వరద ఉధృతి ప్రమాదకరంగా మారింది. బుధవారం ఉదయం 11,735 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో, సాయంత్రానికి 66,126 క్యూసెక్కులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20.17టీఎంసీలు కాగా, ప్రస్తుతం 10.436 టీఎంసీలకు నీరు చేరింది. తాగునీటి అవసరాల కోసం ఎల్లంపల్లి నుంచి నంది పంప్ హౌస్ ద్వారా 4 మోటార్లను (ఒక్కోటి 3,150 క్యూసెక్కులు) ఆన్ చేసి 12,600 క్యూసెక్కుల నీటిని గాయత్రి పంప్‌హౌస్ (లక్ష్మీపూర్)కు తరలిస్తున్నారు. మానేరు, మూలవాగుల నుంచి మధ్యమానేరుకు ఇన్‌ఫ్లో 4,556 క్యూసెక్కులకు చేరింది. ప్రాజెక్ట్ సామర్థ్యం 27.55టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.576 టీఎంసీల నిల్వ నమోదైంది. మరోవైపు ఎస్సారెస్పీకి ప్రస్తుతం 3,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, నిల్వ 16.545 టీఎంసీలకు చేరింది. అప్పర్ మానేరుకు 1,400 క్యూసెక్కుల వరద వస్తుండగా నీటిమట్టం 1469.00 అడుగులకు (0.617టీఎంసీల)కు చేరింది.ఎడతెరిపిలేని



ముసురు..

పెద్దపల్లి జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 66 వేల క్యూసెక్కులు దాటడంతో, ఎగువ నుంచి మరింత వరద వస్తే ఏ క్షణంలోనైనా క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. రామగుండం, మంథని ఏరియాల్లోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో బొగ్గు తవ్వకాలు, రవాణా ప్రక్రియకు తాత్కాలికంగా ఆటంకం ఏర్పడింది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని మూలవాగు ప్రవాహంతో జయవరం, మల్లారం, హనుమాజీపేట, లింగంపల్లి గ్రామాల్లో ఎండిపోతున్న వరి నాట్లకు ప్రాణం వచ్చినట్టయింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వరదలు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. గోదావరి నదికి ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద పరవళ్లు తొక్కుతోంది. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఇన్‌ఫ్లో పెరిగింది. ములుగు జిల్లాలోని కన్నాయిగూడెంలోని సమ్మక్క సాగర్ బ్యారేజీలోనూ ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగింది. దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్‌వెల్ వద్ద గోదావరి నీటిమట్టం పెరిగింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోనూ కురుస్తున్న వర్షాల కారణంగా భారీగా వరద వస్తుండటంతో రాచపల్లి పంచాయతీ మల్లాపురం వద్ద ఉన్న పాలెం ప్రాజెక్టు నిండింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. కంకల వాగు కూడా ఉప్పొంగి ప్రవహిస్తోంది. కన్నాయిగూడెం మండలం సమ్మక్క సాగర్ బ్యారేజీకి భారీగా గోదావరి వరద చేరుతుంది. 20 గేట్లను తెరచి లక్షా 34 వేల 94 క్యూసెక్కుల వరదను కిందకు విడుదల చేశారు. అలాగే, జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో చంద్రుపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

కృష్ణా నది ఎగువ పరివాహకంలో కుండపోత వర్షాలు

కృష్ణా నది ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. విద్యుత్ అవసరాల కోసం ప్యారాలాల్ కెనాల్‌కు 600 క్యూసెక్కులు మొత్తం కలిపి 20,000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు 62,171 క్యూసెక్కుల నీరు వస్తోంది. కిందికి 76,015 క్యూసెక్కులు వదులుతున్నారు. ఆల్మట్టి రిజర్వాయర్‌కు 68,525 క్యూసెక్కులు వస్తుండగా 64,613 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా జూరాల నుంచి 27,210 క్యూసెక్కుల నీటి వరద వస్తోంది. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 41.2 టీఎంసీల నీటి నిల్వ ఉంది. వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. జోగులాంబ జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం నీరు విడుదల చేశారు. వనపర్తి జిల్లా మదనాపురంలోని రామన్పాడ్ రిజర్వాయర్ ప్రధాన ఎడమ కాలువ ద్వారా, రాజీవ్ భీమాపేజ్-2 నుంచి నీటిని ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి తదితరులు దిగువకు విడుదల చేశారు.

## ఉత్తరాంధ్రలో ఏనుగుల దాడులకు చెక్..

**మొదటిపేజీ తరువాయి**

ఈ శిబిరం ఏర్పాటు ఉత్తరాంధ్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన అభివర్ణించారు.

సీతానగరం మండలం గుచ్చిమి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రకృతి మనది కాదు, మనమే ప్రకృతిలో భాగం. కాబట్టి దానితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉన్నప్పుడే సుస్థిర ప్రగతి సాధ్యమవుతుంది" అని అన్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో అడవుల నుంచి ఏనుగులు గ్రామాల్లోకి రావడం, రైతుల పంటలను నాశనం చేయడం, రాత్రిపూట ప్రజలు భయంతో జీవించడం వంటి సమస్యలు చాలాకాలంగా ఉన్నాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతోనే 'గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియా'ను ఏర్పాటు చేశామని వివరించారు.

గతంలో చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో 'జయంత్', 'అభిమన్యు' అనే కుంకీ ఏనుగులు అటవీ శాఖ అధికారులతో కలిసి అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ సాయంతో అక్కడ ఏనుగుల దాడుల్లో మరణాలను 70 శాతానికి పైగా తగ్గించామని, పంట నష్టాన్ని కూడా గణనీయంగా నివారించామని పేర్కొన్నారు. మన్యం జిల్లాలోనూ అలాంటి విజయాన్నే సాధించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ శిబిరం కోసం నాలుగు కుంకీ ఏనుగులను పంపిన కర్ణాటక ప్రభుత్వానికి, ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఏనుగులను బహుమతిగా ఇవ్వడాన్ని అక్కడి ప్రజలు తమ సంపదను పంచుకోవడంతో సమానంగా భావిస్తారు. ఇది వారి ఉదారతకు, స్నేహానికి నిదర్శనం. తెలుగు ప్రజల భద్రతపై ప్రేమతో ఏనుగులను పంపినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన అన్నారు. మానవులు, ఏనుగులు సామరస్యంగా సహజీవనం చేసేందుకు ఈ శిబిరం వేదికగా నిలుస్తుందని ఆశిస్తూ, దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

**మొదటిపేజీ తరువాయి**

వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.  ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.  సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.  దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సేల్స్‌ఫోర్స్‌తో చేతులు కలిపిన
# ఆదమాస్ యూనివర్సిటీ..




**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** ఆదమాస్ యూనివర్సిటీ ప్రపంచంలోనే నంబర్-1 ఏజెంటిక్ ఏఐ సీఆర్ఎం సంస్థ సేల్స్‌ఫోర్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో తొలి సేల్స్‌ఫోర్స్ అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనుంది. అనుభవాధారిత విద్య, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులను కృత్రిమ మేధ (ఏఐ)ఆధారిత, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దాలన్న విశ్వవిద్యాలయ నిబద్ధతకు ఈ భాగస్వామ్యం మరింత బలం చేకూర్చనుంది.ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఏజెంట్‌ఫోర్స్, ఏజెంట్‌ఫోర్స్ 360 ప్లాట్‌ఫార్మ్, టాబ్ల్యూ మరియు డేటా 360 వంటి సేల్స్‌ఫోర్స్ సాంకేతికతలను ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం కల్పించనున్నారుఈ సాంకేతికతలను పాఠ్యాంశాల్లో భాగం చేయడం ద్వారా విద్యార్థులు ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన, ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ఫ్లోల అభివృద్ధి, అనలిటిక్స్ డ్యాష్‌బోర్డుల రూపకల్పన, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు వినియోగిస్తున్న సాంకేతికతలతో వాస్తవ వ్యాపార సవాళ్లకు పరిష్కారాలు రూపొందించే ప్రాయోగిక అనుభవాన్ని పొందనున్నారు.ఈ సాంకేతికతలను పాఠ్యాంశాల్లో భాగం చేయడం ద్వారా విద్యార్థులు ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన, ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ఫ్లోల అభివృద్ధి, అనలిటిక్స్ డ్యాష్‌బోర్డుల సృష్టి, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు వినియోగిస్తున్న అదే సాంకేతికతలతో వాస్తవ వ్యాపార సవాళ్లకు పరిష్కారాలు రూపొందించే నైపుణ్యాలను ఆదమాస్ యూనివర్సిటీ అందించనుందనీ పేర్కొంది.

## శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ, మహంకాళి దేవి బోనాల ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు..



**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):**ఆగస్టు 9న నిర్వహించనున్న శ్రీశ్రీ శ్రీ నల్లపోచమ్మ దేవి, శ్రీ మహంకాళి దేవి మందిరం కమిటీ నటరాజ్ నగర్ సబ్జి మండి లో బోనాల మహోత్సవం సందర్భంగా ఏర్పాట్లను వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు పరిశీలించారు. అందులో భాగంగా డీసీపీ జే రాఘవేంద్ర రెడ్డి,ఏసిపి పి. తిరుపతి,ఎస్ హెచ్ ఓ కుంసింపుర సిఐ రాములు,ఎస్ హెచ్ ఓ టపాచపుత్ర బాలకృష్ణ,మాజీ కార్పొరేటర్ మండగిరి స్వామి లు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్, ఎలక్ట్రీషన్స్, ఎండోమెంట్ వాళ్లతో పాటు వివిధ శాఖల అధికారులు బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ దేశి వేణుబాబు, ఉమ్మడి బోనాల కమిటీ అధ్యక్షులు కట్ట లింగం, ప్రధాన కార్యదర్శి అల్లే రామ్ కుమార్, ఉమ్మడి బోనాల గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లింగోజిగూడ డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లింగోజిగూడ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ హనుమాన్ దేవాలయం వద్ద గత రెండు రోజులుగా వర్షపు నీటిలో డ్రైనేజీ నీరు కలిసి రోడ్డు మీద నిలిచి ఉండడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాలనీవాసుల సూచన మేరకు సుధీర్ రెడ్డి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, ఇక్కడ ఉన్న వరదనీరు తొలగిస్తున్న మళ్ళీ వరదనీరు వచ్చి చేరుతుంది అని అన్నారు. వెంటనే సుధీర్ రెడ్డి స్థానిక వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి వెంటనే ఇంద్ర నాగేంద్ర నుంచి ఎస్బిఐ బ్యాంక్ వరకు క్రింద వేసిన ట్రంక్ లైన్ నందు ఏమైనా చెత్తాచెదారం పేరుకుపోయిందో చూడాలని కోరడం జరిగింది.దానికి వెంటనే స్పందించిన అధికారులు ఒక్కొక్క డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ వద్ద చూడగా కొన్నిచోట్ల చెత్తాచెదారంతో డ్రైన్స్ నిండిపోయి అట్టి వరదనీరు ఇట్టి కాలనీ లోనికి రావడం జరిగిందని గుర్తించడం జరిగింది.వెంటనే అట్టి మ్యాన్ హోల్స్ నందు చెత్తాచెదారం శుభ్రం చేయగా భాగ్య నగర్ కాలనీ నందు ఉన్న వర్షపునీరు సాఫీగా వెళ్లడం జరిగింది.దానికి గాను కాలనీవాసులు సుధీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఎప్పటికప్పుడు మ్యాన్ హోల్స్ నందు పేరుకుపోయిన చెత్తాచెదారం క్లీన్ చేయాలని అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ సీనియర్ నాయకులు తిలక్ రావు,కాలనీ అధ్యక్షులు రాము,జనరల్ సెక్రెటరీ జగన్నాథరెడ్డి,రాజు యాదవ్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా
# వృక్షజీవి డా.వి. మార్కండేయులకు "వనసఖ" అవార్డు ప్రదానం






**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా వృక్షజీవి డా.వి. మార్కండేయులు కు ప్రతిష్టాత్మకమైన "వనసఖఅవార్డు" ప్రదానం చేయబడింది.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా డా. మార్కండేయులు పర్యావరణ పరిరక్షణ, విస్తృత స్థాయి మొక్కల నాటకం,ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో చేస్తున్న విశిష్ట సేవలు మాటల్లో వర్ణించలేనివని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా ఇటువంటి పర్యావరణ కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే డా. మార్కండేయులతో కలిసి ప్రకృతి సేవలో నిమగ్నమై ఉన్న ఈసీజీ ఫౌండేషన్ గ్రీన్ ఆర్మీ సభ్యులను కూడా అభినందించారు.అనంతరం డా. వి.మార్కండేయులుమాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. కాలుష్య రహిత సమాజమే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని, అందరూ ప్రకృతిని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తన సేవలను గుర్తించి తెలంగాణ గవర్నర్ గారి చేతుల మీదుగా "వనసఖ" అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ అవార్డును తనతో పాటు నిరంతరం అండగా నిలుస్తూ పర్యావరణ ఉద్యమాన్ని విజయవంతం చేస్తున్న ఈసీజీ గ్రీన్ ఆర్మీ సభ్యులందరికీ అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఫ్యూచర్ సిటీ పరిధిలో కేసులను త్వరగా చేదిస్తున్నాం..

**సీపి.తరుణ్ జోషి..**

**చైన్ స్నాచింగ్ నేరస్తులను పట్టుకున్న కేశంపేట పోలీసులు.**

**7తులాల బంగారం,1బైకు,5 మొబైల్స్,రెండు కత్తులు స్వాదినం..**

**మీడియా సమావేశంలో పాల్గొన్న:డిసిపి శిరీష,ఏసీపీ లక్ష్మీనారాయణ**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డీసీపీ కార్యాలయం లో పోలీసులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో పాల్గొన్న ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి,కేసు వివరాలు వెల్లడించారు.సీపీ తరుణ్ జోషి తెలిపిన వివరాల ప్రకారం
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల సంతాపూర్ పరిధి,అలాగే కడ్తాల్ వద్ద రెండు చోట్ల ఈ నెల 24 వ తేదీ నాడు ఇద్దరు మహిళల మేడలో నుండి బంగారు చైన్లు లాక్కెళ్లినట్లు పిర్యాదులు రాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారని, సాంకేతిక పరిజ్ఞానం తో కేసును దర్యాప్తు చేసి దుండగులను బుధవారం రోజు కేశంపేట వద్ద పట్టుకున్నట్లు తెలిపారు.ఇద్దరు నిందితులు రాజస్థాన్ నుండి షాద్ నగర్ పరిధిలో వరి కోతల సమయం లో వరి కోత మిషన్ పని మీద తరచూ ఇక్కడకి వస్తారని,వెళ్లే ముందు ఇక్కడ దొంగతనాలు చేసి వెళ్ళిపోతారని తెలిపారు. నిందితులు వాడిన బైక్ మహబూబ్ నగర్ వద్ద దొంగించారని,
మొబైల్ ఫోన్లు రైలు లో దొంగిలించారని తెలిపారు.ఇద్దరిని అరెస్ట్ చేయగా మరొకరు పరారిలో ఉన్నట్లు తెలిపారు.నిందితుల నుండి 8 తులాల బంగారం,ఒక బైకు ఐదు మొబైల్ ఫోన్లు,రెండు కత్తులు సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు.
నేరాల అదుపు కు ప్రజల సహకారం పోలీసులకు కావాలన్నారు.ఈ మీడియా సమావేశంలో డిసిపి శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ,సిఐలు శ్రీనివాస్, నరహరి,ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియలో 83.73 శాతం ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి..

### 16,661 ఓటర్ల డిజిటలైజేషన్ ఇంకా పూర్తి కావాల్సి ఉంది.(ఆర్డిఓ)సరిత..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.జూలై 29 మధ్యాహ్నం 12 గంటల వరకు అందిన ఏఈఆర్ఓల నివేదికప్రకారం,
నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు ఉండగా,వారిలో 2,04,662 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయి.దీంతో 83.73 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది.షాద్ నగర్ నియోజకవర్గంలో మండలాల వారీగా పరిశీలిస్తే,కొందుర్గు లో 91.22 శాతం,కేశంపేటలో 90.15 శాతం,జిల్లేడ్-చౌదరిగూడలో 89.76 శాతం,ఫరూక్‌నగర్ రూరల్‌లో 88.29 శాతం, కొత్తూరులో 88.15 శాతం, నందిగామలో 86.69 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. కాగా,షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 65.13 శాతం మాత్రమే పూర్తవడంతో అక్కడ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 2,27,765 మంది ఓటర్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాగా, మొత్తం పురోగతి 93.18 శాతానికి చేరుకుంది.ఇంకా 16,661 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉంది.వీరిలో అత్యధికంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 10,847 మంది, ఫరూక్‌నగర్ రూరల్‌లో 2,148 మంది,నందిగామలో 1,567 మంది,కొత్తూరులో 1,086 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలను వేగవంతం చేస్తున్నారు.
ఓటర్ల వివరాల మ్యాపింగ్,డిజిటలైజేషన్ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు,బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించాలని షాద్‌నగర్ ఆర్డీఓ సరిత కోరారు.





# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

**వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం**

**దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు**

**ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,జూలై29(ప్రజావినికిడి):**
కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహాబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాఫర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.



## సాయిబాబా ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి..

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ బాలాజీ నగర్ కాలనీ నందు ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద రెడ్డి దేవాలయం చైర్మన్ ముదుపు జయ యాదగిరి రెడ్డి,ముదుపు సందీప్ రెడ్డి మరియు పలువురు నాయకులు,సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదల జీవనాధారమైన దుకాణాలను కూల్చివేయడం మానవత్వానికి విరుద్ధం..

**డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ -బాధితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్..**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
ఎన్నో ఏళ్లుగా వీధి వ్యాపారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న షాపూర్ నగర్ రాజీవ్ పార్క్ పక్కన,రెండు వైపులా పూర్తిగా మూసి ఉన్న రోడ్డులో చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న నిరుపేద వ్యాపారస్తులపై సిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా ఉద్దేశపూర్వకంగా చర్యలు చేపట్టి, సుమారు 12 దుకాణాలను పూర్తిగా ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమైన విషయం.ఈ సంఘటనను బీఆర్ఎస్ నాయకులు అన్వర్ వెంటనే డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని బాధిత వీధి వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి బాధిత వీధి వ్యాపారస్తులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నిరుపేదల జీవనాధారమైన దుకాణాలను కూల్చివేయడం మానవత్వానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.వీధి వ్యాపారుల హక్కులను పరిరక్షిస్తూ వారికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## హైడ్రా పై రాజకీయాలు తగదు..

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్..**



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
హైడ్రా అధికారి రంగనాథ్ ని కమిషనర్ పదవి నుండి తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును నాణెం కు ఒకవైపు చూసి దాన్నే ఎత్తిచూపడం వల్ల గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు ఎటుపోవని కాబట్టి హైకోర్ట్ తీర్పును రాజకీయం చేయవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనను విడుదల చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు రక్షణ కొరకు ఏర్పడ్డ హైడ్రా కొద్ది రోజులలోనే అనేక మంచి మరియు ప్రజలకు నష్టం కలిగించే చర్యలు కూడా తీసుకున్నప్పటికీ వీటివల్ల ఎక్కువగా నష్టపోయిందిచ కబ్జాదారులు మాత్రమేనని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ నియోజకవర్గంలో చూసిన కుంటలు చెరువులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి ఏదో మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని ఆ విషయాన్ని హైడ్రా వచ్చాక అనేక కూల్చివేతల వల్ల కబ్జాదారులకు నష్టం వాటిల్లడం వల్లనే కోర్టులకు పోయి అబద్ధపు సమాచారాన్ని ఇచ్చి వారి కబ్జాలను కాపాడుకుంటున్నారని అంతేకానీ పేద ప్రజలు హైడ్రాకి వ్యతిరేకంగా కోర్టుకు పోయిన సందర్భాలు చాలా తక్కువ అని కాబట్టి హైడ్రా లేక హైడ్రాధికారి రంగనాథ్ చర్యలు కబ్జాదారులకు నష్టమని అన్నారు.సిపిఐ గా కూడా హైడ్రా పై భిన్నభిప్రాయాలు ఉన్నప్పటికీ చెరువులు కుంటలు అభివృద్ధి విషయంలో హైడ్రాకు మద్దతిస్తూనే, పరికి చెరువు లో జరిగిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో హైడ్రా రంగనాథ్ విఫలమయ్యారని ఇటువంటి విషయంలో హైడ్రాను తప్పుపట్టుతున్నామని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో పక్షపాత,సొంత రాజకీయ నాయకుల అభిప్రాయాలను పరిగననలోకి తీసుకోని హైడ్రా ను సొంత సంస్థ లాగా ఉపయోగించుకోవడం వల్లే నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కారణమని కావున రేవంత్ రెడ్డి నిష్పాక్షపాతంగా వ్యవహరించి గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

## పసుమాములలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు





**ఎల్బీనగర్,జులై 29,(ప్రజావినికిడి):** పసుమాములా లోని శ్రీ బాబా కరుణ మందిరం. దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు సుంకోజు బాలా చార్యులు మాట్లాడుతూ, గురుపౌర్ణమి రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 5 గంటలకు మేలుకొలుపు హారతితో ఉత్సవాలు ప్రారంభించగా, అనంతరం 6 గంటలకు స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహించామని తెలిపారు. పుష్పాభిషేకం హోమం నిర్వహించారు.అనంతరం అన్నదాన మహోత్సవం నిర్వహించారు.గురు పౌర్ణమి సందర్భంగా భక్తులందరూ శ్రీ సద్గురు శిరిడి సాయినాథ్ మహారాజ్‌ను దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో స్వామివారి అనుగ్రహం, కృపాకటాక్షాలను పొందాలని ప్రధాన అర్చకులు కోరారు. సాయినామ స్మరణ, భజనలతో ఆలయం మొత్తం భక్తి పారవశ్యంతో మునిగిపోయిందిఈ కార్యక్రమంలో సిరి ప్రగడ పరం కుశరావు, బాలకృష్ణ,బాలా చార్యులు, ఆదినారాయణ, వెంకట్ రెడ్డి, ప్రభాకర శ్రీనివాసరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణిమ సందర్భంగా సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజలు..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
గురుపౌర్ణిమ సందర్భంగా పద్మ నగర్-2 లో, బ్యాంక్ కాలినీ మరియు బౌద్ధ నగర్ లోనీ సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుంట సిద్ధిరాములు సన్మాన నేత మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని బాబాను వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేట్ బషీరాబాద్ లో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో అనిల్ గౌడ్, బౌద్ధ నగర్ సాయిబాబా దేవాలయం లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు కృష్ణతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ములుగు జిల్లా కలెక్టర్

**ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**చీకుపల్లి-పెద్దగొల్లగూడెం ఇసుక వాగు రోడ్డు పరిస్థితిని పరిశీలించినజిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**





**వాజేడు,జులై 29(ప్రజావినికిడి):**
జిల్లా లో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, తెలిపారు. బుధవారం వాజేడు మండలం చీకుపల్లి-పెద్దగొల్లగూడెం ఇసుక వాగు డైవర్షన్ రోడ్డు పరిస్థితిని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రత్యామ్నాయ రహదారి పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ఇసుకవాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరద నీరు రావడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు దెబ్బ తినడంతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి-163,పై వాహనాల రాకపోకలు తాత్కాలికంగా నిలపడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,వరద ప్రవాహం తగ్గిన అనంతరం ప్రత్యామ్నాయ రహదారిని అత్యవసరంగా పునరుద్ధరించి రాకపోకలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పోలీస్,రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రస్తుత వరద ఉధృతి అధికంగా ఉండటంతో పైపులు దెబ్బతినకుండా డైవర్షన్ రోడ్డుకు ఇరువైపులా కాల్వలు తవ్వి నీటిని మళ్లిస్తున్నట్లు తెలిపారు.వరద ప్రవాహం తగ్గిన వెంటనే రోడ్డును తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో,ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కొండా కృపాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎచ్ 163,రోడ్డు వల్ల నిలిచిన నీటిని తొలగించిన సర్పంచ్





**వాజేడు,జులై 30,(ప్రజావినికిడి):**
గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకి రైతుల పంట పొలాలు ముంపునకు గురై పంటలు వేసుకోవడానికి ఇబ్బందిగా ఉండటంతో సర్పంచ్ బోదేబోయిన భరత్ కుమార్ కు రైతులు తమ గోడు చెప్పగా ఇప్పగూడెం, సుందరయ్య కాలనీ పరిధిలో నిలిచిపోయిన నీరుని పర్శిలించగా ఎన్ఎచ్ 163 రోడ్డు దగ్గర్లో ఉన్న కల్వర్టు పక్కన తాత్కాలిక డైవర్షన్ రోడ్డు పోచారు దాంతో భారీగా నీరు నిలిచిపోవడంతో పంట పొలాలు మునిగిపోయాయి సర్పంచ్ వెంటనే జెసిబి తెప్పించి కాలువ తీపిచ్చి నీటిని బయటికి తరలించడం జరిగింది దీంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేసారు.

## డ్రైనేజీ లేక మాజీ సర్పంచ్ ఇంట్లోకి వర్షపు నీరు

**నాగారం గ్రామంలో వర్షం వస్తే చాలు ప్రజలకు కష్టాలే కష్టాలు**

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన డ్రైనేజీ సమస్య..**

**తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



**వాజేడు,జులై 29,(ప్రజావినికిడి):**
నాగారంలో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా గ్రామంలో తీవ్ర ఇబ్బందులను మిగిల్చింది.భారీ వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొదెబోయిన కృష్ణ నివాసంలోకి భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో ఇల్లు పూర్తిగా జలమయంగా మారి,ఇంట్లోని సామగ్రి తడిసిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో కనీస డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో రోడ్లపై,ఇళ్ల పరిసరాల్లో నీరు నిలిచిపోయి చివరకు ఇళ్లలోకి చేరుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతి వర్షాకాలంలో సమస్య పునరావృతమవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మాజీ సర్పంచ్ ఇంటికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఇప్పటికైనా స్పందించి నాగారం గ్రామంలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను అధికారులు తక్షణమే గుర్తించి,నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాగారం గ్రామంలో తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వర్షం వచ్చిన ప్రతిసారీ ఇళ్లలోకి నీరు ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించి, తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పేరూరు ఎస్ఐ జి.కృష్ణప్రసాద్**




**వాజేడు,జులై 30,(ప్రజావినికిడి):**
భారీ వర్షాల కారణంగా పేరూరు పరిధిలోని గోదావరి, వాగులు,వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పేరూరు ఎస్ఐ జి.కృష్ణప్రసాద్ సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి,వాగులుకల్వర్టులు, లోతట్టు ప్రాంతాలను దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేట కోసం గోదావరి, వాగులు, చెరువులు,ఇతర జలాశయాలకు వెళ్లరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రాణాపాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పశువుల కాపరీలు పశువులను మేపుటకు అటవీ ప్రాంతానికి వెళ్ళినపుడు తగిన జాగ్రత్తలు వహించాలని అటవీ ప్రాంతంలో ఉండే వాగులు లోతట్టు ప్రాంతాలు దాటరాధాని, కొండచెరియయాల విరిగి పడే అవకాశం ఉన్నంధున వాటి సమీపములో పశు వులను మేపరాధాని సూచించినారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే వెంటనే పోలీస్ అత్యవసర సేవ డయల్-100 కు సమాచారం అందించాలని కోరారు.భారీ వర్షాల నేపథ్యంలో పేరూరు ఎస్ఐ, మర్రి వాగును, రేగుమాగు వాగును పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండి సహకరించాలని పేరూరు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

## గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు..

### బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రగతి నగర్ నిజాంపేట్ సర్కిల్ సాయినగర్ డిఆర్ కె కాలేజ్ వద్ద ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షిరిడి సాయిబాబా ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యను బోధిస్తున్న గురువులందరికీ గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కురుమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, లలితరెడ్డి,అంజలీదేవి,స్థానిక కాలనీవాసులు, భక్తులు పాల్గొని షిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు

## గురు పౌర్ణమ సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** గురు పౌర్ణిమ పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు ఆలయాల్లో, ముఖ్యంగా శ్రీషిర్డీ సాయిబాబా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఎప్పుడు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, శాంతి, ప్రజలందరికీ సుభిక్షాలు నెలకొనాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మహదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి,ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు తాతిరెడ్డి,పలు డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**హయత్ నగర్,జులై 29 / (ప్రజావినికిడి):**



గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలు తెల్లవారుజాము నుండే సందడి నెలకొన్నాయి. పెద్ద అంబర్పేట్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి తెల్లవారుజాము నుండే బారులు తీరారు. బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.సాయంత్రం స్వామివారికి పల్లకిసేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.బాబా అనుగ్రహముతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ కమిటి సభ్యులు కాల్వ రాజేందర్ రెడ్డి,వడ్డేపల్లి విజేందర్ రెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్దం రామకృష్ణారెడ్డి, దండెం కృష్ణారెడ్డి,సిద్ధేంకి మోహన్ రెడ్డి, పడమటి సుధాకర్ రెడ్డి, పడమటి యాదయ్య,సంతోష్ చారి, ముత్యం రెడ్డి, పడమటి యాదిరెడ్డి,బద్దం గోవర్ధన్, చెల్లమల్ల కన్నారెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా దేవస్థానంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**దిల్‌సుఖ్‌నగర్,(ప్రజావినికిడి):**గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు అదేవిదంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిమాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖశాంతులు,ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువుల మార్గదర్శకత్వం సమాజ అభ్యున్నతికి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు మల్లయ్య,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,గండి సన్నీ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,తిలక్ రావు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యాన్ని బలోపేతం చేయండి..

### కార్పొరేట్ వైద్య దోపిడిని అరికట్టాలని జిల్లా సదస్సును జయప్రదం చేయండి..కీలుకాని లక్ష్మణ్..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



ప్రజా వైద్యాన్ని బలోపేతం చేయాలని కార్పొరేట్ వైద్య దోపిడీని అరికట్టాలని ఆగస్టు 2వ తారీఖు జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఉదయం షాపూర్ నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర కరపత్రం విడుదల చేసి ఈ సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత కానీ నేడు ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య రంగాన్ని ప్రోత్సహించే విధానాలు అమలవుతున్నాయని ఫలితంగా జ్వరం. జలుబు చేసిన వేల రూపాయలు. శస్త్ర చికిత్స చేయించుకోవాలన్నా లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని వైద్య ఖర్చులు భరించలేక లక్షలాది కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని కొందరు చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారనీ. ఇటీవల కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించి అక్కడికి వచ్చినటువంటి రోగులతో మాట్లాడిన సందర్భంలో సౌకర్యాలు అరకొరగా ఉన్నా యని,జనాభా కు తగ్గట్టు వైద్యులు లేరని మందుల సరఫరా అరకొరగా ఉన్నదని.కనీసం ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పరికరాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వ దవాఖానాల స్థలాలు వాహనాల పార్కింగ్ చెత్త డంపింగ్ కేంద్రాలు గా మారుతున్నాయని పాలకులు ప్రభుత్వ వైద్యాన్ని పూర్తి గా నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ లకు అప్పగించాలని చూస్తుందని అలాంటి కుట్రలను తిప్పి కొట్టి ప్రభుత్వ వైద్యాన్ని కాపాడు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య,శీను సంతోష్,దుర్గనాయక్,కలీల్,షఫీ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న

## :మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురు పూర్ణిమ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరంఆలయనిర్వాహకులు,భక్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్,పిల్లి.శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్,గోపాల్,ఎస్పీ శివ,మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి,చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,బిక్షపతి, ప్రేమ్ కుమార్ గౌడ్,గుండు అశోక్, రాఘవేందర్ గౌడ్,పులిజాల నవీన్,వెంకటేష్, నవీన్,శ్రీకాంత్ తదితరులు సాయిబాబా భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సిద్ధాపూర్ సమస్యపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ కు వినతి..

### బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,అందె బాబయ్య

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు వల్ల ప్రభావితమయ్యే ఎస్సీ కుటుంబాలు, అసైన్డ్ భూములు కోల్పోయిన రైతులు, చిన్న, సన్నకారు రైతుల హక్కులు,ఆరోగ్యం,తాగునీరు, జీవనోపాధిని రక్షించాలని కోరుతూ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబయ్య లు ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్‌చందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిద్ధాపూర్,పరిసర గ్రామాల్లోని పలువురు ఎస్సీ కుటుంబాలకు గతంలో ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయించిన విషయాన్ని కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు.అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి భూములను స్వాధీనం చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం అదే ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రావడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన



నెలకొన్నదని వివరించారు.

**పర్యావరణ కాలుష్యంతో జీవనోపాధికి ముప్పు**

మిగిలిన ఎస్సీ చిన్న,సన్నకారు రైతులు వ్యవసాయం, పశు పోషణ,కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతిపాదిత ప్రాజెక్టు కారణంగా భూగర్భ జలాలు,నేల, గాలి కలుషితమయ్యే ప్రమాదం ఉందని వారు కమిషన్‌కు వివరించినట్లు తెలిపారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు వ్యవసాయం, పశుపోషణ,జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ పరిశీలన చేయాలి**

స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, పూర్తి స్థాయి పర్యావరణ పరిశీలన,ప్రజా విచారణ నిర్వహించకుండా ప్రాజెక్టు ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత ప్రాజెక్టును తక్షణమే నిలిపివేసి, పర్యావరణపరంగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరినట్లు వెల్లడించారు. న్యాయం జరుగుతుందనే ఆశాభావం సిద్ధాపూర్ సమస్యను జాతీయ ఎస్సీ కమిషన్ గంభీరంగా పరిగణించి, ప్రభావిత ఎస్సీ కుటుంబాలు, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య వ్యక్తం చేశారు.

## సైనిక సంక్షేమ శాఖఆధ్వర్యంలో వీర రత్న ఫౌండేషన్ నిర్వహించిన

# వీరనారీల మహిళా సాధికారత సదస్సు..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
వీర రత్న ఫౌండేషన్ (వి అర్ ఎఫ్) అనేది లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ. దేశ రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేసిన భారత సాయుధ దళాలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సిఎ పి ఎఫ్) సిబ్బంది వీరనారులు వారి పిల్లల సామాజిక, ఆర్థిక సాధికారత, సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఈ సంస్థ విశేషంగా కృషి చేస్తోంది.ఈ నేపథ్యంలో, వీరనారులు అలాగే వారి కుటుంబ సభ్యులను సంస్థతో సులభంగా అనుసంధానం చేయడంతో పాటు,వారికి సంస్థ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలు,వాటిని పొందే విధానం, సంస్థ లక్ష్యాలు, విలువలు, కార్యక్రమాల అమలు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా వీరనారులు వారి కుటుంబాలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరేలా మార్గనిర్దేశం చేయబడింది.ఈ ఒరియంటేషన్ కార్యక్రమం 2026 జూలై 29న తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ సైనిక్ ఆరామ్ ఘర్ ప్రాంగణంలో వీర రత్న ఫౌండేషన్ ప్రతినిది శ్రీమతి దీప్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.తెలంగాణ రాష్ట్రంలోని వీరనారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో




పాల్గొన్నారు. మొత్తం సుమారు 30 మంది లబ్ధిదారులు హాజరై,వీర రత్న ఫౌండేషన్ అందిస్తున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాలు అలాగే భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ ఎన్.ఆర్.బాబు, డైరెక్టర్,సైనిక సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్రం వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరనారులు వారి కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ,వారికి అవసరమైన అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ వీర రత్న ఫౌండేషన్ (వి అర్ఎఫ్) సేవలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు వీరనారులు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అలాగే, కార్యక్రమానికి హాజరైన వీరనారులు వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, సైనిక సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ వారి సంక్షేమం కోసం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గురు పౌర్ణమి సందర్భంగా గురువుకు ఘన నివాళి..

**తన గురువు దండు జనార్దన్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో తనను గుర్తింపు రావడానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన తన గురువు గారైన దండు జనార్దన్ కు తన నివాసంలో గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొండన్నగూడ గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్,మహిపాల్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు గురు పౌర్ణమి సందర్భంగా పూలమాలలు శాలువాలతో వారి రాజకీయ గురువు అయిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో దండు శరత్ చంద్రబాబు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అన్మారి వెంకటయ్య,టీడీపీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,డాక్టర్ వెంకటరమణ,పత్రికా విలేఖరి బాల రాజేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి

## : మంత్రి నారా లోకేశ్

**విజయవాడ,జూలై 29: (ప్రజావినికిడి):**
రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్-2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్-2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగష్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.



**3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో**
జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్-1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది.

మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్-2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

# ఆమెతో అలా పరిచయం..

## ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన సజ్జనార్

**లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్టు**
**కేసు వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్**
**నిందితుడు గతంలో కానిస్టేబుల్‌గా పని చేసినట్లు వెల్లడి**



**హైదరాబాద్,జూలై 29: (ప్రజావినికిడి):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సహచర మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి చేసిన ఫిర్యాదు మేరకు అరెస్టయిన అతడిని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో నిందితుడిని చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.
శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ(ఎస్‌వీపీఎన్‌పీఏ)లో శిక్షణ పొందుతున్న కర్ణాటకకు చెందిన 30 ఏళ్ల మహిళా అధికారిణి జూలై 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి తనపై పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా, అసభ్యకర సందేశాలు పంపాడని, కత్తితో బెదిరించి, గొంతు నులిమి హత్య చేసేందుకు ప్రయత్నించాడని ఆమె ఆరోపించారు. తన ప్రైవేట్ వీడియోలను చిత్రీకరించి భర్తకు పంపాడని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్య నాయక్ నేతృత్వంలోని ప్రత్యేక బృందానికి అప్పగించారు. బాధితురాలికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఆమె మెడ, బుగ్గలపై గాయాలున్నట్లు నిర్ధారణ అయింది.
నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి గతంలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించినట్లు సజ్జనార్ వెల్లడించారు. యూపీఎస్సీలో 350వ ర్యాంకు సాధించి ఐపీఎస్‌కు ఎంపికైన అతను, 2025 డిసెంబర్ నుంచి శిక్షణ పొందుతున్నాడని తెలిపారు. అదే ఏడాది మధ్యలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాధితురాలితో నిందితుడికి పరిచయం ఏర్పడినట్లు వివరించారు. కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ కు ఎంపికైన తన విజయప్రస్థానంపై ఉదయ్ కృష్ణారెడ్డి పెట్టిన పోస్టుకు బాధితురాలు స్పందించడంతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో, తాను 2024 బ్యాచ్ ఐపీఎస్‌కు ఎంపికయ్యానని, ఎక్స్‌ట్రా ఆర్డినరీ లీవ్‌లో ఉన్నందున 2025 బ్యాచ్‌తో కలిసి శిక్షణ తీసుకోనున్నట్లు బాధితురాలు నిందితుడికి తెలియజేసినట్లు వెల్లడించారు. ఆ పరిచయం కాస్తా స్నేహంగా మారి, తదనంతరం ప్రేమకు దారితీసిందని సజ్జనార్ పేర్కొన్నారు.
శిక్షణ సమయంలో వీరి మధ్య బంధం బలపడినప్పటికీ, కొంతకాలానికి ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయని తెలిపారు. నిందితుడి పలుమార్లు ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడమే కాకుండా, బాధితురాలి ల్యాప్‌టాప్‌ను విసిరికొట్టి ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. బాధితురాలు తనను బ్లాక్ చేయడంతో, నిందితుడు నకిలీ సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి వ్యక్తిగత చాట్ వివరాలను బహిర్గతం చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడని సజ్జనార్ తెలిపారు. వేధింపులు భరించలేక బాధితురాలు అతడికి దూరంగా జరిగి మరొకరిని వివాహం చేసుకున్నప్పటికీ, నిందితుడి వేధింపులు కొనసాగడంతో చివరకు ఆమె పోలీసులను ఆశ్రయించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనుమానితులకు కౌన్సిలింగ్ ఇచ్చిన లాలాగూడా ఇన్స్పెక్టర్ రవి కిరణ్..

## బోనాల పండుగ శాంతియుతంగా చేయాలి..



**సికింద్రాబాద్, (ప్రజా వినికిడి):**రాబోయే బోనాల పండుగను శాంతియుతంగా, అవాంతరాలు లేకుండా జరుపుకునేందుకు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం 28వ తేదీ ఉదయం 10:00 గంటలకు ఇన్స్పెక్టర్ రవి కిరణ్ 15 మంది అనుమానితులకు నివారణ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లాలాగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి కిరణ్ నేతృత్వం వహించారు. ఆయన ప్రతి అనుమానితుల జాబితా హోల్డర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడారు. పండుగ సమయంలో మంచి ప్రవర్తనను పాటించాలని, చట్టాన్ని గౌరవించాలని, ఎలాంటి చట్టవిరుద్ధమైన, సంఘ వ్యతిరేక, లేదా నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. బోనాల పండుగ సమయంలో ఎలాంటి నేరపూరిత కార్యకలాపాలలో పాల్గొన్నా, శాంతికి భంగం కలిగించినా,లేదా ప్రజా భద్రతకు భంగం కలిగించినా చట్ట ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనుమానితులకు గట్టిగా హెచ్చరించారు.

# పిపిపి విధానంలోకి రిజిస్ట్రేషన్ సేవా కేంద్రరాలు

## హైకోర్టులో పిల్ దాఖలు...విచారణ వాయిదా

**అమరావతి,జూలై 29(ప్రజావినికిడి):**
రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పీపీపీ విధానాన్ని తీసుకువస్తూ జీ.ఓ.ఎం.ఎస్ నం.396 జారీని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణను మూడు వారాల పాటు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఈ పిల్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం బుధవారం విచారించింది. అనంతరం దీనిని వాయిదా వేసింది. పీపీపీ విధానంలో ప్రైవేట్ సంస్థలకు రిజిస్ట్రేషన్ పక్రియ అప్పగించడం చట్టవిరుద్ధమని ఈ పిటిషన్‌లో పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే అధికారం ప్రభుత్వానికి లేదని వారు స్పష్టం చేశారు. శాసనసభలో చట్ట సవరణలు లేకుండా జీఓ ద్వారా ఈ విధానాన్ని అమలు చేయడం చట్ట విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంతో వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధి దెబ్బతింటుందని సదరు పిల్‌లో పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో డాక్యుమెంట్‌పై రూ.2 వేల వరకు ఫెసిలిటేషన్ ఛార్జీ ప్రజలపై అదనపు భారం పడుతుందని ఆవేదన చెందారు. రిజిస్ట్రేషన్ సేవలను బలోపేతం చేయాలే తప్ప ప్రైవేటీకరణ అవసరం లేదని పిల్‌లో సూచించారు. రిజిస్ట్రేషన్ పక్రియలో ప్రైవేట్ జోక్యంతో అవినీతి, అక్రమాలు పెరిగే అవకాశం ఉందని పిటిషనర్ ఆరోపించారు. ఆస్తుల వివరాలు, వ్యక్తిగత సమాచారం, బయోమెట్రిక్ డేటా భద్రతపై ఈ సందర్భంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీఓ అమలును నిలిపివేసి, ప్రభుత్వ అధికారుల ద్వారానే రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగించాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర న్యాయస్థానంలో ఈ ప్రజా ప్రయోజన వాజ్యాన్ని పిటిషనర్ పాముల బలరాం దాఖలు చేశారు. ఆయన తరఫున అడ్వకేట్ నర్రా శ్రీనివాస్‌రావు న్యాయవాదిగా వ్యవహరించారు.

# భార్య, అత్తమామల వేధింపులు

## సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్,జూలై29(ప్రజావినికిడి):**



భార్య, అత్తమామల వేధింపులు భరించలేక ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అంబర్‌పేట్ డివిజన్ ఉమర్ నగర్‌లో సుల్తాన్ (44) అనే వ్యక్తి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య అస్మా ఫరిన్, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడి అత్త సబియా బేగం మామ షరీఫ్ నిజామాబాద్‌లో ఉంటారు. సుల్తాన్ పండ్ల వ్యాపారంలో వచ్చిన డబ్బులను తన కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో వేయాలని, ప్రతినెల 5 నుంచి 6 వేల రూపాయలు తన భార్యకు ఇస్తున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. కుమార్తె పేరు మీద డబ్బులు వేస్తున్నానని తన భార్య చెప్పడంతో ఆమెను నమ్మానని అన్నాడు. పోస్టాఫీస్‌కి వెళ్లి చూడగా కుమార్తె అకౌంట్లో కేవలం రూ. 6 వేలు మాత్రమే ఉన్నాయని సుల్తాన్ పేర్కొన్నాడు. అదే విధంగా నిజామాబాద్‌లో స్థలం కొనమని అత్తమామలకు రూ. 3 లక్షలు ఇవ్వగా వారు స్థలం కొనకుండా మోసం చేశారని అన్నాడు. పండ్ల వ్యాపారంలో 20 నుంచి 25 లక్షల రూపాయలు సంపాదించి.. తన భార్యకు ఇవ్వగా ఆమె డబ్బులు లేవని చెబుతోందని సుల్తాన్ వాపోయాడు. పైగా ఆమె అక్రమ సంబంధాలను కలిగి ఉందని సెల్ఫీ వీడియోలో తెలిపాడు. డబ్బులు అడిగితే ఫరిన్, ఆమె తల్లిదండ్రులు తనను మానసికంగా వేధిస్తున్నారని, వారి వేదన భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నానని వీడియోలో పేర్కొన్నాడు. తన డబ్బులను పిల్లల పేరు మీద ఉంచాలని సుల్తాన్ వీడియోలో వెల్లడించాడు.

# కామారెడ్డి జిల్లాలో మహిళకు మోసం

## నగదు లెక్కిస్తామని చెప్పి 15వేలతో ఉడాయింపు

**కామారెడ్డి,జూలై29(ప్రజావినికిడి)::** కామారెడ్డి జిల్లాలోని ఎస్‌బీఐ బ్యాంకులో ఓ మహిళను దొంగలు మోసం చేసి నగదు కాజేశారు. డబ్బులు లెక్కపెడతామని నమ్మించిన దుండగులు, మహిళ వద్ద ఉన్న నోట్ల కట్టలో నుంచి రూ.15 వేలను చాకచక్యంగా మాయం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన పూజ అనే మహిళ బ్యాంకు పనుల నిమిత్తం కామారెడ్డిలోని ఎస్‌బీఐ శాఖకు వెళ్లింది. బ్యాంకులో నగదు లెక్కపెడుతున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆమెను గమనించారు. అనంతరం ఆమె వద్దకు వెళ్లి డబ్బులను సరిగ్గా లెక్కపెడతామని, నోట్లను పరిశీలిస్తామని నమ్మబలికారు. వారి మాటలను నమ్మిన పూజ తన వద్ద ఉన్న నగదును వారికి ఇచ్చింది. ఈ క్రమంలో దుండగులు ఏమాత్రం అనుమానం రాకుండా వ్యవహరించి, నోట్ల కట్టలో నుంచి రూ.15 వేల నగదును తీసేశారు. అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత నగదు తక్కువగా ఉన్నట్లు గుర్తించిన బాధితురాలు మోసపోయానని గ్రహించింది. ఆమె ఫిర్యాదు మేరకు బ్యాంకులో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల వివరాలను సేకరిస్తున్నారు. బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహించే సమయంలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని బాధితురాలికి పోలీసులు ధైర్యం చెప్పారు.
---------------

# పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?

**జూలై 29 ,(ప్రజావినికిడి):**
పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంతే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్దతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల



ఈ ఎన్‌టిఎ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళ్లల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

**రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం**
**తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు**
**ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ**
**పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు**
**యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,జూలై 29,(ప్రజావినికిడి):**
లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే ఢిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల



నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇకపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు. బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళా కోర్టును ఆశ్రయించిన జోగి కుటుంబ సభ్యులు

**విజయవాడ,జూలై 29,(ప్రజావినికిడి):**
తమను అరెస్ట్ చేయొద్దంటూ మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ కుటుంబ సభ్యులు విజయవాడ మహిళా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వరకట్న వేధింపులు, హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన మహిళా కోర్టు.. కౌంటరు దాఖలు చేయాలని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. జోగి రమేశ్, ఆయన కుటుంబసభ్యులపై ఆయన పెద్ద కోడలు జోగి మేఘన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో హత్యాయత్నం, గృహహింస, వరకట్న నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో నిందితులుగా జోగి రమేష్, అతని సోదరుడు రాము, సోదరి రమ కుటుంబసభ్యులు 11 మందిని చేర్చారు. జోగి రాజీవ్, రమేష్, శకుంతల, రోహిత్, ప్రియాంక, జోగి రాము, అతని ఇద్దరు కుమారులు రాకేష్, పాండు, స్వామి, రమ, సాయి పేర్లను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## మంగినపూడి బీచ్ రోడ్డుకు అనుమతించండి

**కేంద్రమంత్రి గడ్కరీని కోరిన మంత్రి కొల్లు రవీంద్ర**

**న్యూఢిల్లీ,జూలై 29,(ప్రజావినికిడి):** బందరు పోర్టు నుంచి మంగినపూడి బీచ్ మీదుగా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిశారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాల గురించి మీడియాకు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.150 కోట్ల బడ్జెట్‌ను




ఆమోదించాలని మంత్రి సూచించారు. ప్రతిపాదిత రోడ్డు ప్రభుత్వ భూముల గుండా వెళ్తున్నందున భూసేకరణ సమస్య లేదని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా మారుతుందని చెప్పుకొచ్చారు. పోర్ట్ ద్వారా ఎగుమతి, దిగుమతి, కంటైనర్ ట్రాఫిక్ ఊపందుకుంటుందని వెల్లడించారు. మచిలీపట్నం ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ పార్కులు, క్లస్టర్‌లకు సానుకూలంగా మారుతుందని మంత్రి వివరించారు. మంగినపూడి బీచ్‌కు రోడ్డు సదుపాయం పెరిగితే పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఈ రోడ్డు పూర్తయితే పోర్టు, పారిశ్రామిక, పర్యాటక, లాజిస్టిక్స్ అభివృద్ధికి ప్రయోజనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

**నకిలీ వెబ్‌సైట్ గుర్తించిన టిటిడి అధికారులు**

**తిరుమల,జూలై 29,(ప్రజావినికిడి):**
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా ఫేక్ వెబ్‌సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి



ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్‌లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్‌సైట్‌గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్‌లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్‌సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్‌సైట్ అడ్రస్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# దేశీయ సీఫుడ్ ఎగుమతుల్లో విశాఖ పోర్టు హవా..

**2025లో విశాఖ పోర్టు నుంచి 50.87శాతం సముద్ర ఆహార ఎగుమతులు**
**2026లోనూ 48.89శాతం వాటాతో ఆధిపత్యం**
**ఏడాదిలో 29.67 శాతం పెరుగుదల**
**పార్లమెంటులో గణాంకాలు వెల్లడించిన కేంద్రం**
**ఓడీఓపీ పథకంలో విశాఖ పోర్టు కీలక పాత్ర**
**ఏపీలో 26 జిల్లాల్లో 99 ఓడీఓపీ ఉత్పత్తులు**


**విశాఖపట్నం జూలై 29 ,(ప్రజావినికిడి):**
దేశ సముద్ర ఆహార ఎగుమతులకు విశాఖపట్నం పోర్టు ప్రధాన కేంద్రంగా అవతరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన సీఫుడ్ ఎగుమతుల్లో 50.87 శాతం వాటా ఒక్క విశాఖ పోర్టు ద్వారానే నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. 2023-24లో ఈ వాటా 29.67 శాతంగా ఉండగా, ఏడాదిలోనే 21 శాతానికి పైగా పెరగడం విశేషం.లోక్‌సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ



వివరాలు వెల్లడించారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎంపెడా) గణాంకాల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తం 7.38 బిలియన్ డాలర్ల సముద్ర ఆహారాన్ని ఎగుమతి చేయగా, అందులో 2.19 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు విశాఖ పోర్టు ద్వారానే జరిగాయి. 2025లో విశాఖ పోర్టు వాటా 50.87 శాతానికి చేరగా, 2026లోనూ 48.89 శాతంతో ఆధిపత్యాన్ని కొనసాగించింది.విశాఖ పోర్టు దేశ సముద్ర ఆహార ఎగుమతులకు కీలక ద్వారంగా మారిందని కేంద్రం పేర్కొంది. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి (ఓడీఓపీ) పథకంలో భాగంగా ఈ పోర్టు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ ప్రదర్శనలు, కొనుగోలుదారులు -అమ్మకందారుల సమావేశాలు, విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తం 99 ఓడీఓపీ ఉత్పత్తులను గుర్తించినట్లు కేంద్రం తెలిపింది. స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహం, విలువ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల పెంపుపై రాష్ట్రం దృష్టి సారించిందని పేర్కొంది. దీనివల్ల ప్రపంచ మార్కెట్లలో ఆంధ్రప్రదేశ్ పోటీతత్వం మరింత బలపడుతోందని వివరించింది.

# రెండు భాగాలుగా అల్లు,అట్లీల రాకా మూవీ

## వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.

# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు

## దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు హిట్ -నటులుగా విజయ్ దేవరకొండ, రీతూవర్మలకు గుర్తింపు




తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. 'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన,

సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు.బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి విభాగాల్లో రెండు నంది అవార్డులు కూడా ప్రకటించబడ్డాయి. ఇందులో రీతూ వర్మ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆ సమయంలో నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సినీ పురస్కారాల్లో కూడా 'పెళ్లిచూపులు'కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ చిత్రాన్ని సెకండ్ బెస్ట్ మూవీగా ఎంపిక చేసి చిత్రబృందాన్ని సత్కరించింది. దీంతో విడుదలై పదేళ్లు పూర్తయినా 'పెళ్లిచూపులు' ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'రామాయణం' తర్వాత మరో మైథాలజీ..

## సాయి పల్లవి కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్!

సినిమా ఇండస్ట్రీలో సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ఏకైక నటి సాయి పల్లవి. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో సౌత్ నుంచి నార్త్ వరకు అగ్ర హీరోయిన్‌గా దూసుకుపోతోంది. త్వరలో 'రామాయణం'లో సీతగా కనిపించనున్న ఈ సహజ నటి, మరో మైథాలజీ సినిమాకు కూడా ఓకే చెప్పినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. వివరాలు చూద్దాం.. ప్రత్యేకమైన పాత్రలతో సరికొత్త ట్రెండ్: ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లకు తమ వర్సటాలిటీని నిరూపించుకునే అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. కానీ సాయి పల్లవి మాత్రం కథల ఎంపికలో సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఇక మీడియం రేంజ్ హీరోల నుంచి పాన్ ఇండియా సినిమాల వరకు, నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు బిజీ హీరోయిన్‌గా మారింది. వెండితెర సీతమ్మగా అలరించేందుకు సిద్ధం: ప్రస్తుతం ఆడియన్స్ అందరూ ఈ దీపావళికి థియేటర్లలోకి రాబోతున్న 'రామాయణం' సినిమా కోసం తీవ్ర ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇందులో సీతమ్మ పాత్రలో సాయి పల్లవి కనిపించబోతోంది. ఈ బాలీవుడ్ విజువల్ వండర్‌లో ఆమె పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో అని దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు చాలా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. 'తండేల్' తర్వాత మరో తెలుగు ప్రాజెక్ట్: తెలుగులో 'తండేల్' సినిమా తర్వాత సాయి పల్లవి కొత్తగా ఏ ప్రాజెక్ట్‌కూ సంతకం చేయలేదు. దీంతో ఆమె తదుపరి తెలుగు సినిమా ఏదోనని ఫ్యాన్స్‌లో ఆసక్తి పెరిగింది. అయితే తాజాగా దర్శకుడు కిషోర్ తిరుమల ఆమెకు ఒక పవర్‌ఫుల్ కథ చెప్పినట్లు తెలుస్తోంది. ఇక 'అమ్మోరు' తరహా కథాంశంతో సాగే ఒక మైథాలాజికల్ కథకు సాయి పల్లవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. క్యూలో ఉన్న సౌత్ ప్రాజెక్టులు: ఒకవైపు మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతికి జోడీగా ఒక సినిమా, అలాగే ధనుష్‌తో 'ఓమ్' అనే తమిళ చిత్రంలో నటిస్తూ సాయి పల్లవి బిజీగా ఉంది. ఇక ఈ కమిట్‌మెంట్స్ పూర్తి కాగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కే ఈ భారీ మైథాలజీ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. 'రామాయణం' తర్వాత సాయి పల్లవి కెరీర్‌లో రాబోతున్న వరుసగా రెండో మైథాలాజికల్ ఫిల్మ్ ఇది కావడం విశేషం. దేవుళ్ల కథ నేపథ్యం, భారీ బడ్జెట్‌తో తెరకెక్కే ఇలాంటి చిత్రాలలో సాయి పల్లవి తనదైన నటనతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ వార్త నిజమైతే సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండుగే అని చెప్పాలి.



# 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్




యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.

# ఆదర్శకుటుంబం నుంచి సంపూర్ణ పాత్ర పరిచయం




విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది. రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

## వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్టుల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613